మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

మంగళవారం 11 ఫిబ్రవరి 2025




- ఉప ఎన్నికల కోసం ప్రజలు చూస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదు
- రైతు రాజ్యం అని అధికారంలోకి వచ్చి మోసం చేసిన రేవంత్
- రేవంత్ సోదరులు కొడంగల్‌లో భూములపై కన్నేశారు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్
- రోడ్డుషోలో కేటీఆర్‌కు ప్రజలు, రైతుల బ్రహ్మరథం

# ఏడాదిగా రాష్ట్రంలో కౌరవ పాలన

**కోస్గి మేజర్‌న్యూస్:** తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన కొనసాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. సోమవారం నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన రైతు నిరసన దీక్షలో పాల్గొని మాట్లా డారు. ఏడాది పాలనలో ప్రజలకు రేవంత్ సర్కార్ చేసింది ఏమిలేదని అన్నారు. కొడంగల్‌లో ముఖ్యమంత్రి సోదరులు పేద ప్రజల భూములపై కన్నేసారని ఆరోపిం చారు. రైతు రాజ్యం అని చెప్పి 14 నెలల క్రితం అధికా రంలోకి వచ్చిన కాంగ్రెస్ రైతులకు 2లక్షల రుణమాఫీ చేయకుండా మాయమాటలు చెప్పి తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నా రని మండిపడ్డారు. కొడంగల్‌కు ఫార్మా కంపెనీలు తెస్తానని అమాయక గిరిజనుల భూములు బలవంతంగా తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ తీరుపై వ్యతిరేకంగా పోరాటం చేసిన అమాయక రైతులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. 14 నెలలుగా కొడంగల్‌లో కురుక్షేత్ర యుద్ధం జరుగుతుందని అన్నారు. లగచర్ల రైతులు అన్యాయానికి గురికాకుండా వా రికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు. కొడంగల్‌లో ప్రజలు ఉప ఎన్నికల కోసం చూస్తున్నారని, రేవంత్ రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉ న్నారని ఆయన అన్నారు. రేవంత్ మళ్ళీ పోటీ చేస్తే 50 వేల మెజార్టీతో గెలిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుం టానని కేటీఆర్ సవాలు చేశారు. కాంగ్రెస్‌వస్తే రైతుబం దుకు రాం రాం పలుకు తారని కేసీఆర్ ఆనాడే చెప్పారని, రేవంత్ మాయమాటలు ప్రజలు మోసపో యారని అన్నారు. కొడంగల్ గిరిజనుల పక్షాన తాము పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఏడాదిలోనే రేవంత్ సర్కార్ విఫలమైందని అన్నారు. నరేందర్ రెడ్డి జైలుకు వెళ్ళింది గిరిజనుల కోసం,

మిగతా 2లో



## ఆంజనేయ స్వామిని సేవించి తరించాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- దివిటిపల్లి డబుల్ బెడ్ రూం కాలనీలో వైభవంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం
- ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి తన తోడ్పాటు ఉంటుంది
- ముడా నిధులతో బ్రహ్మండంగా అభివృద్ధి చేస్తాం



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ భక్తితో ఆంజనేయ స్వామిని సేవించి తరించాలి అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని దివిటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ లో జరిగిన శ్రీశ్రీశ్రీ జిట్టా ఆంజనేయ స్వామి, నవగ్రహ దేవతలను, ధ్వజ స్థంభం, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి రక్షణగా నిలబడే ఆంజనేయ స్వామి వారిని అలాగే గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడే బొడ్రయిని ఈ కాలనీలో అంగరంగ వైభవంగా ప్రతిష్టించుకోవడం సంతోషదాయకంగా ఉందని ఆయన అన్నారు. మంచి వాతావరణంలో ప్రతిష్టించుకొన్న ఈఆలయ ప్రాంగణంలో నిత్యం భక్తులతో కిటకిటలాడాలని, ఇక్కడ ప్రతిష్టించుకొన్న ఆంజనేయ స్వామి వారు భక్తుల కోరికలు తీర్చాలని, స్వామి దర్శనం చేసుకొంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ దేవాలయం దేదీప్యమానంగా ఈ అభివృద్ధి చెందాలని, ఈ దేవాలయ అభివృద్ధి బాధ్యత నాది కూడా అని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో ఈ దేవాలయాన్ని అందరం కలిసి మరింత అద్భుతంగా అభివృద్ధి చేసుకుందామని



మిగతా 2లో

## ఇందిరమ్మ రాజ్యంలో అన్నీ రంగాల్లో అభివృద్ధి

- ఖిల్లాగణపురం మండలంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపైనే కాంగ్రెస్ పార్టీ పూర్తి దృష్టి సారిస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలం లోని పలు గ్రామాలలో %జజ% రోడ్లకు డ్రైనేజీల నిర్మాణాలకు %దీు% రోడ్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా సూరాయిపల్లి గ్రామంలో %జ==, రాజ ్రా% నిధులు 5 లక్షల వ్యయంతో %జజ% రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఉప్పర్ పల్లి గ్రామంలో



మిగతా 2లో

## సంచార చేపల విక్రయ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఇందిరా మహిళా శక్తి ద్వారా సబ్సిడీపై స్త్రీ నిధి బ్యాంక్ రుణం ద్వారా అందించిన సంచార చేపల విక్రయ వాహనం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,మత్స్య శాఖ ద్వారా ఐ.కె.పి 60 శాతం సబ్సిడీ తో సబ్సిడితో 40 శాతం స్త్రీనిధి రుణం ఎస్.బి.ఐ బ్యాంక్ సంచార చేపల విక్రయ వాహనంను కోయిల్ కొండకు చెందిన కర్నె కవిత,(భర్త శ్రీహరి) మంజూరు చేయడం జరిగింది. సోమవారం అట్టి సంచార చేపల విక్రయ వాహనం ను లబ్దిదారురాలు కర్నె కవిత జిల్లా కలెక్టర్ కార్యాలయంనకు తీసుకు రావడం జరిగింది. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వాహనం రిజిస్ట్రేషన్ పేపర్లు లబ్దిదారురాలు కర్నె కవితకు




మిగతా 2లో

## ఏడాదిగా రాష్ట్రంలో కౌరవ పాలన

(మొదటి పేజీ తరువాయి)



బీసీల కోసం వారి భూములను కాపా డేందుకు గాని, రేవంత్ రెడ్డిలాగా సూటికేసులు తీసుకొని ఎమ్మెల్యేలను కొనేందుకు వెళ్లి జైలుకు వెళ్లలేదని అన్నారు. మేము ఓడిన ప్రజల పక్షాన ఉంటాం, ప్రజల సంక్షేమం కోసం కొట్లాడుతాం, ప్రభుత్వాన్ని తప్పకుండా నిలదిస్తాం అని అన్నారు. లగచర్ల బాధిత మహిళ జ్యోతి కుతూరుకు భూమి నాయక్ అనే నామకరణంచేసిన కేటీఆర్. అంతకుముందు పట్టంలోని రామాలయం చౌరస్తా నుండి కళాశాల మైదానం వరకు నిర్వహించిన రోడ్డుషోలో ప్రజలు, రైతులు కేటీఆర్‌కు పూలు చల్లుతూ బ్రహ్మరథం పట్టారు. రైతులు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సత్యవతి రాథోడ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అల వెంకటేశ్వర రెడ్డి, అంజయ్య యాదవ్, మహేష్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్, శ్యాసం రామకృష్ణ, వెంకట్ నర్సిములు, మధుసూదన్ యాదవ్, మహిపాల్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని సేవించి తరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కోస్గి శివప్రసాద్ రెడ్డి, సురేందర్ రెడ్డి, చర్ల శ్రీనివాసులు, జే.చంద్రశేఖర్, మురళి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంచార చేపల విక్రయ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ అంద చేశారు. సంచార చేపల విక్రయ వాహనం యొక్క వివరాలు, వారు వాహనంను ఎక్కడ, ఎలా ఉపయోగించుకుంటున్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సబ్సిడిపై ఇచ్చిన ఇట్టి సంచార చేపల విక్రయ కేంద్రం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. లబ్ధిదారురాలు కర్నె కవిత సబ్సిడీ పై వాహనం. లభించడంతో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారిణి రాధ రోహిణి, ఎల్.డి.ఎం.భాస్కర్ తదితరులు అన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** అర్హులైన లబ్ధిదారులకు నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు కల్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహాశీల్దార్ వెంకటేష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని పేర్కొన్నారు. కావున ఆయా గ్రామాల లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని తహాశీల్దార్ కోరారు.

## నేడు టీ- షాట్‌లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం-

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని మీ యాజమాన్యాల ఉన్నత పాఠశాలలోని 10 వ తరగతి విద్యార్థులకు పాఠశాల విద్య శాఖ వారిచే విషయ నిష్ణాతులచే పదవ తరగతి లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీడియో కాన్ఫరెన్స్ సమావేశము ఈ రోజు టీ శాట్ ద్వారా ఉదయం గం.10:30 ని.లకు ప్రసారం అవుతుంది. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పదవ తరగతి విద్యార్థులు పై కార్యక్రమాన్ని ఐ ఏప్ పి ల ద్వారా తప్పనిసరిగా వీక్షించేలాగా ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలని డి ఈ ఓ ప్రవీణ్ కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు వచ్చే సందేహాల నివృత్తికై ఆయా విషయ నిష్ణాతులను ఈ కార్యక్రమం ద్వారా ఇచ్చే నెంబర్కు సంప్రదించి నివృత్తి చేసుకునేలా, ప్రోత్సహించాలన్నారు. తప్పనిసరిగా ఆయా విషయ ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు పాల్గొనాలన్నారు.

# పట్టణంలో యాదవ భవన నిర్మాణం పనుల గురించి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో యాదవ సంఘం భవన నిర్మాణానికి మొదటి నుండి పూర్తి బాధ్యత తీసుకొని భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు నేను మీ వెన్నంటే ఉంటాను అంటూ యాదవ సోదరులకు ధైర్యాన్ని కల్పించి మొదటి విడతగా 25 లక్షలు మంజూరు చేసి భవన నిర్మాణ పనులను స్పీడ్ అప్ చేసి, యాదవ సోదరులకు భరోసా కల్పించారు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సోమవారం యాదవ భవాన నిర్మాణం కమిటీ సభ్యులు, నిర్మాణ పనులను వాటి వివరాలను ఎమ్మెల్యే డాక్టర్ వివరించి తెలిపారు. వెనువెంటనే మరో 25 లక్షలు రెండో విడత గా ,మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. యాదవ సోదరులకు ఈ భవన నిర్మాణానికి ముందుండి బాధ్యత వహిస్తున్న భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కాశన్న యాదవ్కి మరియు భవన నిర్మాణ కమిటీ సభ్యులకి, ప్రత్యేకంగా భవన నిర్మాణ పనులకి టైం కేటాయిస్తున్నటువంటి యాదవ సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ భవన నిర్మాణం ముందు భవిష్యత్తు తరాలకి ఎంతో ఉపయోగకరమని భవన నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు యాదవ సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటేలో కింగ్ షోటోకాన్ విద్యార్థులకు పతకాలు






**పాలమూరు మేజర్ న్యూస్ :** విశాఖపట్నంలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన 2వ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో సీనియర్ వ్యక్తిగత కటా లో మహమ్మద్ హుజేఫ్ షరీఫ్ బంగారు పతకం, కుమితే విభాగంలో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా 15 ఏళ్ల విభాగంలో మారియ బేగం బంగారు పతకం, 13 ఏళ్ల విభాగంలో ఆయేషా బేగం బంగారు పతకం, సాబేర్ పాషా బంగారు పతకం, 14 ఏళ్ల విభాగంలో సూఫియన్ అలీ బంగారు పతకం, 12 ఏళ్ల విభాగంలో అమాన్ అలీ బంగారు పతకం, అదేవిధంగా హాఫీసా బేగం రజత పతకం, బి నిఖిల్ రజక పతకం, సాయి ప్రణీత్ కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు సినీ హీరో సుమన్ చేతులమీదుగా పతకాలు, సర్టిఫికెట్ అందుకున్నట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్ల కొత్వాల్ , కింగ్ షోటోకాన్ కరాటే ప్రతినిధులు లక్ష్మణ్, చెన్న వీరయ్య, రఫిక్ పటేల్ , బాలు మహేందర్ నాయక్, తిరుపతయ్య,కాంగ్రెస్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ అభినందించారు.

# చెంచు గిరిజనులకు దుప్పట్లను పంపిణీ

### - ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉల్లంగోండ్ల రాజు





**లింగాల, మేజర్ న్యూస్:** చెంచు గిరిజనులకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉల్లంగొండ్ల రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాత రాయవరం గ్రామంలో తన జన్మదిన వేడుకల్లో భాగంగా 50 మంది చెంచు గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్నదని అన్నారు. చెంచు గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను సద్వినియోగ పరుచుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు. వెనుకబాటుతనానికి చదువుకోక పోవడమే కారణమని కాబట్టి చిన్నారులను చదివించాలని కోరారు. చెంచు గిరిజనులకు చేయూత అందించడానికి అటవీలో నివసించే చెంచు గిరిజనులకు, మైదాన ప్రాంతంలోని పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. పేదలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అందరిని భాగస్వాములు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు అండగా నిలుస్తూ మండలంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. అనంతరం రాయవరం గ్రామంలో విద్యార్థులకు బిస్కెట్లు చాక్లెట్లను పంపిణీ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య,దారారం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

---

## ఇందిరమ్మ రాజ్యంలో అన్నీ రంగాల్లో అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



ఉప్పరపల్లి నుంచి మంగంపల్లి గ్రామానికి రూ.2 కోట్ల 53 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డుకు పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం ఎస్సీ కాలనీలో %జతీతీ ంఎజూ% నిధుల నుంచి 10 లక్షల వ్యయంతో నిర్మించే %ఎఎ% రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు సోలిపురం గ్రామంలో %ఎతీతీ ంఎజూ% నిధుల నుంచి 15 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు రుక్కనపల్లి గ్రామంలో %ఎతీతీ ంఎజూ% నిధుల నుంచి 5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఆగారం గ్రామంలో %ఎతీతీ ంఎజూ% నిధుల నుంచి 5 లక్షల వ్యయంతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు కమలుద్దీన్ పురం గ్రామంలో %ఎతీతీ ంఎజూ% నిధుల నుంచి 30 లక్షల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్లకు డ్రైనేజీలకు పనులకు సంబంధించిన శంకుస్థాపనలు చేశారు సిఆర్ఆర్.ఎస్‌సిపి. ఎన్ఆర్ఈజీఎస్ వెంకటం పల్లి నిధులు 20 లక్షలతో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు ఖిల్లా గణపవరం మండల కేంద్రంలో సి ఆర్ ఆర్ ఎస్ సి పి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంనిధులు 30 లక్షల 50 వేల వ్యయంతో నిర్మించే



డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలతో పాటు ఎస్ డి ఎఫ్ నిధులు 2 లక్షల 50 వేలతో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, రవి నాయక్, దామోదర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యల పరిష్కారం కోసం 13న సదస్సు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట సహకార భారతి ఆధ్వర్యం లో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నారాయణపేట లో ఈ 13 న చేనేత కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు అఖిల భారత చేనేత విభాగం కో కన్వీనర్ కే.శ్రీనివాసులు తెలిపారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని నారాయణపేట పట్టణం,మండలంలోని జాజాపూరం, ఉత్కూర్ మండలం చిన్నపోర్ల గ్రామాల్లో పర్యటించి సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్మికుల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. 13 న జరిగే సమావేశానికి సహకార భారతి చేనేత విభాగం అఖిల భారత అధ్యక్షులు అనంతకుమార్ మిశ్రా, సహకార భారతి రాష్ట్ర కార్యదర్శి నాగిళ్ల కుమారస్వామి పాల్గొంటారనీ తెలిపారు. ఈ సన్నాహక సమావేశాల్లో సహకారభారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెంచె ఉదయభాను,జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, జజాపురం బసుదే కిష్టప్ప విబాగ్ ప్రముఖ రాధాకృష్ణ, యంగలి రఘు రాములు, కొంగరి రాములు, బాలాప్ప, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తాం

### - ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శివరాం తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి ఫిబ్రవరి 10వ తారీఖు వరకు పది రోజుల్లో 46 కాన్పులు చేయడం జరిగిందన్నారు, అందులో సాధారణ కాన్పులు 32, ఆపరేషన్ 14 అయినట్లు తెలిపారు, అదేవిధంగా 24 గంటల్లోనే 10 సాధారణ కాన్పులు అవ్వగా అందులో ఒక్కరికి కవల పిల్లలు సాధారణ కాన్పు అయిందన్నారు, మొత్తం 11మంది మగ శిశువులు జన్మించినట్లు తెలిపారు, సాధారణ కాన్పుల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గైనకాలజిస్ట్ లు విజయ్ కుమార్, సుష్మా, నర్సింగ్ ఆఫీసర్స్ యాదమ్మ, అలువేలకు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ శివరాం సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులతో ప్రధానమంత్రి మోడీ పరీక్షా పై చర్చ

### - సందేశాన్ని వీక్షించిన డిఇఓ ప్రవీణ్ కుమార్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల షాషాబ్ గుట్ట పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పరీక్ష పే చర్చ అనే కార్యక్రమం ప్రసారం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులతో పరీక్షలు వాటిలో విద్యార్థులు పడుతున్న ఒత్తిడి ఎలా అధిగమించాలి అదేవిధంగా జీవితంలో ఏ విధంగా సక్సెస్ అవ్వాలి అనే అంశాలపై విద్యార్థులతో ముచ్చటించడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి డీఈవో ప్రవీణ్ కుమార్, ఏఎమ్ఓ దుంకుడు శ్రీనివాస్ వీక్షించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో డిఇఓ వారికి ఏ విధంగా పదో తరగతి పరీక్షలను రాయాలి అదేవిధంగా జీవితంలో ఏ విధంగా సక్సెస్ అవ్వాలి అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు వారి అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం అత్యధిక మార్కులు తెచ్చుకుని జిల్లాకు మంచి ర్యాంకు ,పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిసాన్ రావ్ జన్మదిన వేడుకలు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. కిషన్ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా కౌకుంట్ల మండల కేంద్రంలోని వారి నివాసంలో. మెదరి సంగం రాష్ట్ర నాయకులు.కోనా రాజశేఖర్.దేవరకద్ర మండల మీడియమిత్రులు కలిసి.వారిని శాలువాతో సత్కరించి ఘనంగా కేక్ కట్ చేసి సన్మానించారు.

# అధైర్య పడకండి.. అండగా ఉంటా..

### - భూములు గుంజుకుంటున్నారని గోడు వినిపించుకున్నా రైతులు - మీ కోసం జైల్ కూడా వెళ్లడానికి సిద్ధంగా ఉన్న

### - రైతులకు భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా సమీపంలో ఉన్న జాయమ్మ చెరువుకు 69 జీవో ద్వారా నీటిని నింపడం ద్వారా దామరగిద్ద బాపన్ పల్లి గ్రామాల శివారులో ఉన్న వందల ఎకరాల పొలాలు ముంపునకు గురై మునిగిపోతాయని సోమవారం దామరగిద్ద మండల రైతులు తాండ గిరిజనులు బాపన్ పల్లి గ్రామ ప్రజలు మాజీ శాసనసభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డిని కలిసి తమ గోడును వినిపించుకున్నారు. దాదాపు వందల ఎకరాల వ్యవసాయ భూమి ముంపునకు గురవుతుందని మా పొలాల్లో సబ్ స్టేషన్ , పంపు హౌస్ ఏర్పాటు చేస్తామని అధికారులు భయబ్రాంతులకు గురి చేస్తున్నారని కేవలం వ్యవసాయం పైనే ఆధారపడుతున్న మేము ఎలా బ్రతకాలి అంటూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు మాజీ ఎమ్మెల్యే స్పందిస్తూ రైతులు ఎవరు దిగులు చెందవద్దని భరోసానిచ్చారు తమకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని భరోసానిస్తూ ప్రభుత్వ అధికారుల పైన పాలకుల పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జయమ్మ చెరువు చుట్టుపక్కల ఉన్నటువంటి రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కనీసం వారికి సమాచారం తెలపకుండా దొంగ సర్వేలు చేయడం ఏంటని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాయమ్మ చెరువు నింపాలంటే పైపుల ద్వారానే ఎందుకు కాలువ ద్వారా నింపవచ్చు కదా అని ప్రశ్నించారు. కేవలం సీఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గాని కొడంగల్ కు భూమి లోపల పైపులు వేస్తూ తద్వారా నీటిని తీసుకుని వెళ్లి నారాయణపేట జిల్లా ప్రజలకు అన్యాయం చేస్తూ నీళ్లను దోచుకుపోవడం జరుగుతుందన్నారు. దామరగిద్ద తాండ గిరిజనుల కు కోసం ప్రభుత్వం పైన పోరాడటానికి సిద్ధంగా ఉన్నానని రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతానని అవసరమైతే రైతుల కోసం జైలు కూడా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని వారికి భరోసా నిచ్చారు.

# తహసిల్దార్ కార్యాలయ ముట్టడియత్నం.. ఆందోళన ఉద్రిక్తం

### - భారీకేడ్లతో అడ్డుకున్న పోలీసులు - రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులు

### - 6 గంటల సేపు రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులు. - వంటావార్పుతో బైఠాయించిన ఆందోళనకారులు.


### - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హామీతో ఆందోళన విరమణ





**అమరచింత, మేజర్‌న్యూస్:** అమరచింత మునిసిపాలిటీ లోని ప్రభుత్వ దుంపాయి కుంటలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల హద్దులు చూపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలు తహసిల్దార్ కార్యాలయ ముట్టడికి ప్రయత్నం చేశారు. ఆరోజు ఉదయం 10:30 నిమిషములకు పాత బస్టాండ్ సమీపంలో రెండు రోజులపాటు ఇల్లు లేని నిరుపేదలు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ మూడవరోజు తహసిల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపు చేస్తూ ముట్టడికి ప్రయత్నం చేశారు. తహసిల్దార్ కార్యాలయావరణలో ఉదయం 9 గంటల నుంచి సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్, ఆత్మకూర్, మదనాపూర్ ఎస్సైలు, పోలీసులు పెద్ద ఎత్తున మొహరించి బందోబస్తు చేశారు. తహసిల్దార్ కార్యాలయముట్టడిని అడ్డుకునేందుకు భారీకెడ్లతో పోలీసులు పెద్ద ఎత్తున మొహరించారు. ఆ ప్రాంతంలో ఆందోళనకారులు తహసిల్దారు కార్యాలయంలోకి ఎవరిని వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. సిపిఎం పార్టీ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగి తోపులాట జరిగింది. ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడి ఆందోళనకారులు భారీకెడ్లను తోసుకుంటూ కార్యాలయ లోపలికి వెళ్లాలని ప్రయత్నం చేసిన పోలీసులు అడ్డగించారు. ఆందోళన కారులు కార్యాలయ సమీపంలోని ప్రధాన రోడ్డుపై బైఠాయింపు చేస్తూ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టుతూ నిరసన తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల దాకా రోడ్డు పైననే ఆందోళనకారులు బైఠాయింపు చేస్తూ ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఇండ్లు లేని నిరుపేదలు, సిపిఎం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎండి.జబ్బార్, జిల్లా నాయకులు మహమూద్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిఎస్. గోపి, ఆర్ ఎన్. రమేష్, బి. వెంకటేష్, అజయ్ లు మాట్లాడుతూ గత 28 ఏండ్లుగా ప్రభుత్వ స్థలంలోని 14 ఎకరాల 32 గుంటల భూమిలో అప్పటి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి దాదాపు 300 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పంపిణీ చేశారని వివరించారు. అప్పటినుంచి నేటి వరకు లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల హద్దులను చూపించకుండా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల లబ్ధిదారులు చాలా రకాలుగా నష్టపోయారని వారు ఆందోళన చెందారు. గత రెండున్నర ఏండ్లుగా ఆ ప్రభుత్వ స్థలంలో లబ్ధిదారులు గుడిసెలు వేసుకుని నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని వారు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల హద్దుల ఏర్పాటు ప్రయత్నం కూడా చేయలేదని వారు ఆరోపించారు. అనేకసార్లు జిల్లా కలెక్టర్కు, ప్రజా ప్రతినిధులకు విన్నవిస్తూ ఉన్నామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల హద్దులను ఏర్పాటు చేసే దాకా ఈ ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేయమని హెచ్చరించారు. ఇండ్లు లేని నిరుపేదలు ఆ ప్రాంతంలోనే రోడ్డుపై వంటావార్పు చేసుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆందోళన చేస్తున్న లబ్ధిదారులకు హామీ ఇస్తూ మాట్లాడారు. తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నిజమైన ఇండ్లు లేని నిరుపేదలు ఎవరైతే ఉంటారో వారిని గుర్తించుటకు అధికారులకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. నేటి నుంచే దుంపాయి కుంటలోని 14 ఎకరాలు 32 గుంటల ప్రభుత్వ స్థలాన్ని హద్దులను పెట్టుటకు తహసిల్దార్ కు, కమిషనర్ కు వాకిటి శ్రీహరి ఆదేశించారు. పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించుటకు తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని పట్టణంలో గ్రామసభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ముట్టడి కార్యక్రమాన్ని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

## రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులు ఇచ్చింది : జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ




**అడ్డాకుల, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగం పురుషులతో పాటు మహిళలకు కూడా సమానమైన హక్కులు కల్పించిందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఇందిరా అన్నారు. సోమవారం అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బాల్యవివాహాలు చేసుకునేవారు చట్ట ప్రకారము అమ్మాయికి 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేసుకోవాలని ఇలా కాకుండా చేస్తే చట్ట ప్రకారం శిక్షార్వులు అవుతారని అంతేకాకుండా ఫోక్సో చట్టం లైంగిక నేరాల గురించి వాటి శిక్షల గురించి వివరించడమే కాకుండా బాల కార్మికుల గురించి ప్రస్తావిస్తూ ఈ చట్టం 18 సంవత్సరాలు నిండిన బాల బాలికలను చదువుకునే వయసులో వారిని శ్రమ దోపిడీ చేయరాదు అని ముఖ్యంగా బాల బాలికలను మత్తు పదార్థాలు అలవాటు చేసి మత్తులోకి దించి వారిచే మత్తు పదార్థాలు సరఫరా చేయించి వారిని వాడుకోవడమే కాకుండా శారీరకంగా మానసికంగా ఏ విధంగా నష్టపరిచిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా కళాశాలలో ర్యాగింగ్ చేసినా ర్యాగింగ్ నిరోధించటానికి చేపట్టే చర్యలు యాంటీ ర్యాగింగ్ మరియు ర్యాగింగ్ చేస్తే వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు పదివేల రూపాయల వరకు జరిమాన విధించబడుతుంది అని అన్నారు. కళాశాల యందు ముఖ్యంగా లైంగిక వేధింపులు జరిగితే కఠిన శిక్షలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. భారత రాజ్యాంగంలో అధికరణ14,15 ప్రకారం మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించబడ్డాయని వారిపై జరిగే లైంగిక వేధింపులు వారి హక్కులను ఉల్లంఘించినట్లయితే తగిన శిక్షలు ఉంటాయని వివరించడం జరిగింది. విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా పరీక్షలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు లింగంపల్లి రేణుకా ఎల్లమ్మ జాతర



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** నారాయణపేట జిల్లాలో సుప్రసిద్ధమైన మండలం లోని లింగంపల్లి రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరగనున్నాయి. జాతర ఉత్సవాలలో భాగంగా ఈ రోజే ప్రధాన ఘట్టం జరుగుతుంది. అమ్మవారికి పెద్ద బోనం సమర్పిస్తారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి 11గంటలకి వంశ పారంపర్య మహిళా పూజారి నోటికి తాళం వేసుకుని శరీరంపై పుట్టం (వేపాకు)ధరించి పెద్ద బోనం ఎత్తుకుని ప్రదక్షిణ చేసి అమ్మవారికి సమర్పిస్తారు. బోనం సమర్పించిన వెంటనే పూజారి నోటి తాళం తనంతట అదే ఊడి పోవడం విశేషం. ఆతరువాత పూజారి గద్దె వినిపిస్తుంది. ఈ తతంగం చూసేందుకు భక్తులు వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలి వస్తారు. పెద్ద బోనం సమర్పణ అనంతరం భక్తులు పూనాకాలు పూనుతు పెద్దఎత్తున అమ్మవారికి బోనాలు సమర్పించి కోళ్ళ,గొర్రెలు, మేకలు బలిచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్‌కాంతులతో ఆకర్షణీయంగా అలంకరించారు. అవాంఛీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడే శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ జాతర మహోత్సవము

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవము నేడు అంగరంగా వైభవంగా జరుగుతుందని ఆలయ కమిటీ పూజారులు క్షిరసాగరే లక్మిబాయి, నారాయణ, బుల్లెట్ సూరి, మరియు తులసిరాం, బాలు తెలిపారు. ఈ సందర్భంగా జాతరకు భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని, అమ్మవారికి నైవేద్యం, మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రతి ఒక్క భక్తులు విధిగా మాస్కులను ధరించాలని వారు కోరారు. చుట్టు పక్కల జాతరకు వచ్చే భక్తులందరికీ తెలియజేస్తున్నామని వారు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో విద్యా గణపతి పున :ప్రతిష్ట మహోత్సవాలు





**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** కోడేరు మండలం రాజాపూర్ గ్రామంలో సోమవారము శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విద్యాగణపతి, రామలింగేశ్వరస్వామి, నాగదేవత పున ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మంలో భాగంగా మూడవరోజు యంత్ర స్థాపన, ప్రాణ ప్రతిష్టాపన విద్యా గణపతి, రామలింగేశ్వర స్వామి, నాగదేవతల పున ప్రతిష్ట కార్యక్రమం అర్చకులు శరత్ చంద్ర, పవన్, శ్రవణ్, సంతోష్, భాస్కర శర్మ పండితులు మంత్రోచ్చారణ చేస్తూ విగ్రహాలను ప్రతిష్టించారు. భక్తిశ్రద్ధలతో ప్రజలు జైశ్రీరామ్, ఓం నమో శివాయ అంటూ నినాదాలతో రాజాపూర్ గ్రామంలో మారుమురోగించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ చీకిరాల పద్మ పట్టాభి(వి6 వెలుగు రిపోర్టర్) దంపతులను ఆలయ కమిటీ సభ్యులు శాల్వతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులు ధర్నా



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఇవ్వలేదని రైతుబంధు ఇవ్వలేదని ఆర్ అండ్ బి రోడ్డు పైన ధర్నా నిర్వహించారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు అనంతరం తాసిల్దార్ తిలక్‌రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్ర మంలో టిఆర్ఎస్ నాయకులు బాలరాజు తిరుపతయ్య యాదవ్ మతి ఎండి మతిన్ శేఖర్ ఎద్దుల గోపాల్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు వడ్డే గోపాల్ కాశీనాథ్ మన్యం నాయక్ ఆయా గ్రామాల టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## జాతీయ స్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు ఎంపికైన ఉద్యోగులను అభినందించిన జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా తరపున రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ స్థానాల్లో విజేతలుగా నిలిచి, జాతీయస్థాయి సివిల్ సర్వీస్ క్రీడలకు ఎంపికైన 10 మంది వివిధ శాఖల ఉద్యోగ క్రీడాకారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శాలువాతో సత్కరించి అభినందించారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ పి అమరేందర్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వి.సీతారాం లతో కలిసి జాతీయ స్థాయి సివిల్ సర్వీస్ ఉద్యోగుల క్రీడాకారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన 10 మంది ఉద్యోగులు ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ రాష్ట్ర స్థాయి పోటీలలో గత నెల జనవరి 23వ తేదీ నుంచి జనవరి 24వ తేదీల్లో హైదారాబాద్ నందు నిర్వహించబడిన వివిధ రకాల క్రీడలలో నాగర్ కర్నూల్ జిల్లా నుండి పాల్గొని ప్రథమ మరియు ద్వితియ స్థానములో గెలుపొంది జాతీయ స్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్ కు 10 మంది నాగర్‌కర్నూల్ జిల్లా క్రీడాకారులు ఎంపికైన వారి ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయస్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాకు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైనా వారి వివరములను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి సీతారాం నాయక్ వివరించారు. 1) డి. అంజనేయులు ( అథ్లేటిక్స్), 2) కె. మహేష్ ( అథ్లేటిక్స్), 3) ఎన్. గోపాల్ ( అథ్లేటిక్స్), 4) వి. లక్ష్మన్ ( అథ్లేటిక్స్), 5) యం. చంద్రకళ ( అథ్లేటిక్స్), 6) జె. లక్ష్మీ (ఖో ఖో), 7) బి. సతీష్ కుమార్ (వాలీబాల్), 8) యం. జ్యోతి (వాలీబాల్), 9) పి. జ్యోతి (వాలీబాల్), 10) ఎన్. జాను (వెయిట్ లిఫ్టింగ్).

## కోయిల్‌కొండ తహసీల్దార్, ఎస్సైలపై చర్యలు తీసుకోవాలి

### - నిన్న సూరారం....నేడు కోత్తూరు - పట్టించుకోని పోలీసులు, రెవిన్యూ, మైనింగ్ అధికారులు

### - సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో ఘోరంగా విఫలమైన కోయిల్ కొండ తహసీల్దార్, కోయిల్ కొండ ఎస్సై లపై వెంటనే చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా కోయిల్ కొండ మండలంలో లింగల్చేడు, సూరారం, వెంకటాపూర్, కొత్తూర్ తదితర వాగుల నుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక మాఫియా అక్రమంగా తరలిస్తున్న కోయిల్ కొండ తహసిల్దార్, ఎస్సైలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు గురి చేస్తుందన్నారు. ఇప్పటివరకు పలుమార్లు తాము సాక్షాదారులతో సహా లిఖితపూర్వకంగా, సోషల్ మీడియా వేదికగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్థానిక తహసిల్దార్, ఎస్ఐలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా గత డిసెంబర్ మాసంలో లింగల్చేడ్ ఇసుక అక్రమ రవాణా అని సాక్షాదారులతో సహా నేనుసైతం ఫిర్యాదు చేస్తే, తూతూ మంత్రంగా ఇసుకను సీజ్ చేశారని, అది కూడా మైనింగ్ శాఖ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు మాత్రమే ఆయా ఇసుక డంపులను సీజ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రవీణ్ గుర్తు చేశారు. ఇదిలా ఉంటే ఈనెల 7న సూరారం బ్రిడ్జి వద్ద అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులపై సాక్షాదారులతో సహా నేనుసైతం ఫిర్యాదు చేయగా, జిల్లా ఉన్నతాధికారుల సూచనల మేరకు ఇసుక డంపులను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కేవలం రెండు రోజుల వ్యవధిలోని తిరిగి అదే కోయిలకొండ మండలం కొత్తూరు గ్రామ శివారులలో దాదాపు 150 నుంచి 200 భారత్ బెంజ్ ల ఇసుకను డంపు చేయడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం తాము సాక్షాదారులతో సహా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సందర్భాలలో, జిల్లా అధికారులు ఒత్తిడి చేసిన సమయంలో తప్ప స్వతహాగా ఇసుక మాఫియాపై కోయిల్ కొండ తహసిల్దార్, ఎస్ఐలు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ఈ సందర్భంగా ప్రవీణ్ విమర్శించారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి ఫిర్యాదు చేసిన, ఇసుక మాఫియా డోంట్ కేర్ అన్నచందంగా తిరిగి కొత్తూరులో 150 నుంచి 200 భారత్ బెంజ్ ల ఇసుకను డంపు చేయడం చూస్తే కోయిల్ కొండ తహసిల్దార్, ఎస్ఐల బాధ్యతారాహిత్యం స్పష్టం అవుతుందని, ఇసుక అక్రమ రవాణాలను పెంచి పోషిస్తున్న కోయిల్ కొండ తహసిల్దార్, ఎస్ఐలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకిలను ప్రవీణ్ డిమాండ్ చేశారు.



## జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు నర్వ విద్యార్థి ఎంపిక



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్వకు చెందిన కావలి సురేష్ జాతీయస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, రిటైర్డ్ పి.ఈ.టి. గోపాలం తెలిపారు. ఫిబ్రవరి 21 22 23వ తేదీలలో నల్లగొండలో జరుగు జాతీయ స్థాయి పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నర్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో కావలి సురేష్ ను ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ శాలువాతో సన్మానించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థితికి చేరుకొని పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆదివారం నాడు జరిగిన జరిగిన సైక్లింగ్ పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన ఆర్ అశ్విని సి స్వప్నలకు సర్టిఫికెట్ ప్రధానం చేశారు. మరియు రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొన్న అజహార్, కళ్యాణ్‌లకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, రిటైర్డ్ పి.ఈ.టి. గోపాలం, పాఠశాల పి.డి స్వరూప,ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, శ్రీనివాసులు, స్నేహ, పాఠశాల పూర్వ విద్యార్థి ఆర్.అయ్యన్న, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మునిసిపాలిటీలోని హాజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాల కరపత్రాలను సోమవారం అమరచింత తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో దర్గా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, తీపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా జరుపుకునే రాజా వలి దర్గా ఉర్సు ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈనెల 14 నుంచి మూడు రోజులు పాటు జరిగే ఉర్సు ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ. శివకుమార్, ఎస్సై. సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎస్ఎం. అరుణ్ కుమార్, నాయకులు మహంకాల విష్ణు, తిరుమలేష్, పోసిరి గారి విష్ణు, ప్రకాశం, శ్యాం కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి దర్గా కమిటీ నాయకులు ఖాజా హుస్సేన్, రఫీ, ఖాసిం, తౌఫిక్, ఇంతియాజ్, దిలీప్, మోహిన్, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ

### - హాజరైన మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని పండ్ల వెంకటేష్ స్వామి ఇంటిదగ్గర సోమవారం శివస్వాములు మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జ్యోతిర్లింగాల పడిమెట్లపై హారతి కర్పూరం వెలిగించి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ స్వాముల పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో అడ్డాకుల మండల మాజీ జెడ్పిటిసి సభ్యుడు రాజశేఖర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపిటిసి అంజనేయులు, మహేష్ యాదవ్, జహంగీర్ గోరి, ఎలుసరి శ్రీనివాసులు, కృష్ణయ్య యాదవ్, నాగరాజు, నరేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**జడ్చర్ల మేజర్ న్యూస్:** జడ్చర్ల మున్సిపాలిటీ 23వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 4లక్షలతో మురుగు కాలువ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, స్థానిక కౌన్సిలర్ ఉమాశంకర్ గౌడ్ తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడుతూ త్వరలోనే అన్ని వార్డులలో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోనేటి నరసింహులు, రాంమ్మోహన్, జావీద్, తాజుద్దీన్, శ్రావణ్, వెంకటయ్య, ఉస్మాన్ మాధవి,పద్మ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలి : వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండల పరిధిలోని జంగం రెడ్డి పల్లి గ్రామంలో శ్రీ గణపతి, ఆంజనేయ స్వామి, ధ్వజస్తంభ నవగ్రహాలు,నాభి శిలా, పోచమ్మ, నాగుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి బిజెపి పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప దంపతులు ముఖ్య అతిథిగా హాజరై ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని, దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## బొందల రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెల్కపల్లి మండల కేంద్రానికి చెందిన బొందల రమేష్ తండ్రి చనిపోయినందున విషయం తెలుసుకున్న నాగర్కర్నూల్ శాసనసభ్యులు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలకపల్లి బొందల రమేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య టౌన్ అధ్యక్షులు మీరే శ్రీనివాసులు మాజీ సర్పంచ్ సూర్య బాల గౌడ్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కిరణ్ రాజు మల్లేష్ గౌడ్ గుగ్గిల ప్రకాష్ టీచర్ పర్వతాలు రామకృష్ణ రాము శేఖర్ కాంగ్రెస్ మహిళా లు మామిళ్ల పల్లిశారద కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వీరభద్రుడు ఊరేగింపు

### - భారీగా హాజరైన శివ భక్తులు











**నాగర్ కర్నూలు ప్రతినిధి మేజర్ న్యూస్** :జిల్లా కేంద్రంలో వీరభద్రస్వామిఊరేగింపు, నందికోళ్ల సేవను సోమవారం శివ దీక్ష గురు స్వామి పలుస విజయ్ కుమార్ ఆధ్వర్యం లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ శివాలయంలో స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి,ర్యాలీగా ప్రధాన వీధుల గుండా వెళ్లి ఆర్డీవో ఆఫీసు,బస్టాండ్, శ్రీపురం చౌరస్తా, నాగనూలు చౌరస్తా, కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు ఊరేగింపు కార్యక్రమం కొనసాగింది. శివదిక్ష స్వాములు శూలాలు గుచ్చుకొని విన్యాసాలు చేశారు. శివ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహించే వీరభద్రుడి సేవ ఊరేగింపు కార్యక్రమంకు శివ దీక్ష స్వాములతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాండురంగయ్య గుప్తా, కోటేశ్వర్,రాజారత్నం, ప్రభు,సాయి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన శివ గురుస్వాములు,శివదీక్ష స్వాములు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం





**కల్వకుర్తి మేజర్ న్యూస్** : దైవ సన్నిధిలోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామపంచాయతీ పరిధిలోని రామగిరి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సీతారాముల కళ్యాణాన్ని ఎమ్మెల్యే తిలకించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవ మార్గం సన్మార్గమని ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడవాలని సూచించారు, దేవాలయాల్లోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందని, ప్రతి ఒక్కరూ దేవాలయాల్లో గడిపేందుకు కొంత సమయం కేటాయించాలన్నారు, దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి





**తెలకపల్లి మేజర్ న్యూస్** : తెల్కపల్లి మండలం పరిధిలోని రామగిరి గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . ముఖ్య అతిథిగా పాల్గొని సీతారాముల కల్యాణోత్సవం లో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో దేవాలయ అభివృద్ధి కి కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా గ్రామాల అభివృద్ధి కూడా ఎక్కడ కూడా మట్టి రోడ్లు లేకుండా బి టీ రోడ్లుగా మార్చుతున్నామని అన్నారు . నాగర్కర్నూల్ నియోజకవర్గంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు , మాజీ సర్పంచులు బాల గౌడ్ , నరేందర్ గౌడ్ సింగల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య , బొాపెల్లి నిరంజన్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి : జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత లో భాగంగా సోమవారం ఉదయం ఐ.డి.ఒ.సి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ లో మండల స్థాయి మాస్టర్ ట్రైనర్ లకు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన నియమ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలని, పోలింగ్ సిబ్బంది తనకు తోచినట్లుగా వ్యవహరించడానికి వీలు లేదని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ పై జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ లు ఇచ్చే ఎన్నికల నిర్వహణ శిక్షణను బాగా అర్థం చేసుకొని మండల స్థాయిలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అందువల్ల శిక్షణ ఏ స్థాయిలో ఉన్న ఎలాంటి అనుమానాలు లేకుండా అన్ని నివృత్తి చేసుకోవాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ మండల ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్ల ద్వారా నిర్వహిస్తున్నందున బ్యాలెట్ బాక్సు ఏవిధంగా తెరవాలి, సీల్ ఏవిధంగా చేయాలి ఎన్నికల నిబంధనలు ఏవిధంగా ఉంటాయో ఫిజికల్ గా చూపించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఒ సురేష్, జడ్పి సీఈఓ యాదయ్య, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్, మండల ట్రైనర్లు పాల్గొన్నారు.

## ముస్లింలను బిసి లో కలపడమేనా కులగణన ఆదర్శమా ...?



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ముస్లింలను బిసిలలో చేర్చడమేనా తెలంగాణ రాష్ట్రం చేపట్టిన కులగణన దేశానికి ఆదర్శమా అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుతవాన్ని పష్ణించారు. కులగణనలో అసలు బిసిలను సర్వే చేయకుండా ముస్లింలను కలిపి బిసిల సంఖ్యను పెంచి చూపుతున్నారని మండిపడ్డారు.అసలు ముస్లింలను బిసి జాబితాలో ఎలా కలుపుతారు అని ప్రశ్నించారు.దీని వల్ల అసలైన బిసిలకు ప్రధానంగా హిందువులకు తీరని అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ కుట్రలను గమనించి హిందువులంతా ఏకమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను భూస్థాపితం చేయాలని కోరారు.

## ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 4 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవల సిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానేపరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధి తులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యా దులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతు న్నాయనీ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు అత్య వసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం...



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో 1వ వార్డు చెందిన మండ్ల సవరమ్మ సోమవారం మరణించడం జరిగింది స్థానిక మాజీ కౌన్సిలర్ చుక్క రాజు వనపర్తి ఎంఎల్ఏ తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది గుజ్జుల శ్రీను , మండ్ల బలరాం, ఆర్ టి కిరణ్, కూరగాయల శేఖర్,బీసీ యాదవ్, మండ్ల చంద్రయ్య, నాగులపల్లి రాము, పోలేపల్లి మోహన్ రాజ్, సుగురు భాస్కర్, మహేష్, చుక్క చింటూ,అందరు కలిసి మరణించిన మండ్ల సవరమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన వల్యే జంగయ్యకురూ. 60000ల సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు అందుకున్న వల్యే జంగయ్య మాట్లాడుతూ నాలాంటి నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండని,తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.తిమ్మాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ,పేదలకు అనారోగ్యాల సమయంలో ఆర్థికంగా ఆదుకుంటున్నందుకు,రాష్ట్ర ప్రభుత్వానికి,జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో మండల సేవాదళ్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, మండల యువత ఉపాధ్యక్షులు వల్యే లక్ష్మణ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేశవులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, రమేష్, రామస్వామి, ఎం.రవి, ఎం.ఆంజనేయులు, నర్సింలు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా జరిపించాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారంగా జరిపించాలని లంబాడీల ఐక్యవేదిక కల్వకుర్తి యూత్ ఇన్చార్జ్ వినోద్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 15న రానున్న సేవాలాల్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సేవాలాల్ జయంతి వేడుకల్లో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 10 లక్షల రూపాయలు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి గిరిజన తండాల్లో ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుకోవాలని వినోద్ నాయక్ పిలుపునిచ్చారు.

## రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్గా రామావత్ జానకిరామ్ నాయక్



**చారకొండ: మేజర్ న్యూస్ :** చారకొండ మండల పరిధిలోని శాంతిగూడెం గ్రామానికి చెందిన రామావత్ జానకి రామ్ నాయక్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా సోమవారం నమోదు చేసుకున్నారు. మారుమూల శాంతి గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి, ఉన్నత చదువులు చదివి తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిలింగ్ లో మెంబర్ గా నియమితులైన సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు, స్నేహితులు జానకిరామ్ నాయక్ కు అభినందించారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చౌదూరు గ్రామానికి చెందిన పిట్ట రమేష్(38) చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం చౌదూర్ గ్రామానికి చెందిన పిట్ట జంగిలయ్య కుమారుడు పిట్ట రమేష్ గ్రామంలోని పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చేపల వల కాళ్లకు చుట్టుకుని నీటిలో మునిగి మృతి చెందినట్లు,ఆదివారం రమేష్ భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## యువకుడు అదృశ్యం కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన బ్యాగరి నవీన్ కుమార్ అదృశ్యమైన సంఘటనపై కేసు నమోదు చేశామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన కీర్తిశేషులు బ్యాగరి యాదయ్య కుమారుడు బ్యాగరి నవీన్ కుమాం ర(21)వృత్తి బైక్ మెకానిక్,గత నెల రోజులుగా పని మానేసి ఇంటి దగ్గరే ఉండేవాడు,ఈనెల 8వ,తేదీ శనివారం ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి నుంచి ఎక్కడికో వెళ్లిపోయినాడు.సాయంత్రం కుటుంబ సభ్యులు ఇంటి కి వచ్చి చూస్తే నవీన్ కుమార్ కనబడలేదు,కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారిని,తమ బంధువులను అందరిని అడిగిన నవీన్ కుమార్ ఆచూకీ లభించలేదు.సోమవారం నవీన్ కుమార్ తల్లి అనసూయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## పొన్నకల్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ లోని ఓపల్లి చెరువులో గుర్తు తెలియని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం నెలకొన్నది. అడ్డాకుల ఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం డ్రాయర్ తప్ప శరీరంపై ఎటువంటి దుస్తులు లేకుండా చెరువులో శవమై తేలిన మగ వ్యక్తిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారని. దాంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గుర్తుతెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కాగా మృతుని గురించి ఆచూకీ తెలిసినవారు 8712659353కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## ఇండ్ల నిర్మాణానికి ఇసుకకు అనుమతి ఇవ్వండి.

**వెల్దండ, మేజర్ న్యూస్ :** పేదల ఇండ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుక అనుమతులు ఇవ్వాలని మండల బిజెపి నాయకులు సోమవారం తహాసిల్దార్ కార్తీక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక అనుమతులు లేకపోవడంతో వ్యాపారులు బ్లాక్ మార్కెట్లో పేదలకు అధిక రేటుకు ఇసుక విక్రయిస్తున్నారని వారు వినతిలో పేర్కొన్నారు. పేదల కష్టాలను గుర్తించి రెవిన్యూ శాఖ తరపున ఇంటి నిర్మాణం చేసుకునే ప్రతి లబ్ధిదారునికి ఇసుక అనుమతి ఇవ్వాలని వారు వినతిల కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు కురిమిద్ద యాదగిరి , ఆచారి మిత్ర మండల అధ్యక్షుడు పరమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చక్రవర్తి, రామస్వామి తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబాలాపురం గ్రామంలో సోమవారం వంకరమోని నాగయ్య మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కంబలాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కి తెలుపగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు కంబలాపురం గ్రామం వెళ్లి వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న వంకరమోని నాగయ్య మృదేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి కుటుంబానికి పరామర్శించడం జరిగింది. మృతుడి కుటుంబంకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కంబలాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు బుడ్డయ్య, లక్ష్మన్న, నగరాల శంకర్, కొండయ్య, ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మేటీలను ఫీల్డ్ అసిస్టెంట్ గా తీసుకోవాలి



**మదనాపురం మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని కొత్త గ్రామపంచాయతీలలో ఈజీఎస్ కింద ఎఫ్ఏ పోస్టులు ఖాళీ అయిన గ్రామపంచాయతీలలో సీనియర్ మేటీలుగా ఉంటూ ఏడు సంవత్సరాల నుండి కూలి పనులు కల్పిస్తున్న ఈజీఎస్ సీనియర్ మేటీలను ఎఫ్ఏలు తీసుకొని గౌరవేతనం ఇవ్వాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కి వినతి పత్రం అందించిన వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల మెటీలు. అలాగే సీనియర్ మేటీలకు ప్రత్యక్షంగా మాస్టర్ కాఫీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్ స్కిల్డ్ కింద 100 రోజులతో సంబంధం లేకుండా మాస్టర్ కాఫీ ఇవ్వాలి. ఎఫ్ఏ లకు ఇచ్చిన మాదిరిగా ఫోన్ సౌకర్యం సీనియర్ మేటీలకు కల్పించాలి. గ్రామ పంచాయతీల నుండైనా సీనియర్ మేటీలకు పదివేల గౌరవేతనం ఇవ్వాలని కలెక్టర్కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల మెటీలు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందనేత చేయూత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలోని చిన్న రాజమూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన్ పారుపల్లి హనుమమ్మ గారు అనారోగ్యంతో మరణించిన సందర్భంగా జీకే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొన రాజశేఖర్ గారి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి జిఎంఆర్ గారి ఆదేశానుసారం కుటుంబాన్ని పరామర్శించి వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని సానుభూతి తెలియపరిచారు తదనంతరం మట్టి ఖర్చుల నిమిత్తం హరిజన్ కనుమమ్మ కుటుంబానికి కోన రాజశేఖర్ గారు ఆర్థిక సహాయం అందించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలగౌడ్ .మాజీ సర్పంచ్ హరిజన్ తిమ్మన్న . ఎర్రగొల్ల రాములు తునకల బాలప్ప. శంకరయ్య .నర్సింలు బాజపల్లి శ్రీను సిద్ధప్ప మరియు గ్రామ పెద్దలు ఉన్నారు.

## వేరుశనగ ధర 6,439

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం వేరుశనగ గరిష్ట ధర 6439, మోడల్ ధర 6020, కనిష్ట ధర 4220 ధర పలికింది. 84 మంది రైతులు మార్కెట్ యార్డ్ లో 965 క్వింటాల వేరుశనగను విక్రయించడం జరిగింది, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు, తాగునీటి సదుపాయం కల్పించారు.

## ఉప్పేర్ లో కళాకారులు తిరుమలేష్ కు సన్మానం



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం పరిధిలోని ఉప్పేర్ గ్రామంలో సోమవారం స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల ఆహ్వాన కోరిక మేరకు గాయకుడు బిజ్వారం ఎస్.తిరుమలేష్ హాజరై విద్యార్థిని, విద్యార్థులకు చదువు యొక్క ప్రాముఖ్యత సామాజిక పలు అంశాలపై చైతన్యం అయ్యే విధంగా బిజ్వారం ఎస్.తిరుమలేష్ చక్కటి పాటలతో ఆకట్టుకొని అవగాహన కల్పించారు. అనంతరం బిజ్వారం తిరుమలేష్ ను అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్, ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,జయరాజు,సంపత్ కుమార్, రాజ్యలక్ష్మి, రామకృష్ణ, జగదీష్,రాజేందర్, కలిసి శాలువతో సన్మానించారు.

## గుర్తింపు లేని కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలి

### ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ )



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో బ్రహ్మంగారి వీధిలో విన్నర్స పేరుతో అనుమతులు లేకుండా గురుకుల నవోదయ కోచింగ్ సెంటర్లను నియమించి వేలకు వేలు ఫీజులను రాబడుతున్నారు విద్యార్థులకు సరైనటువంటి మౌలిక వసతులను కూడా కల్పించడం లేదని నాణ్యతలేని భోజనాన్ని విద్యార్థులకు అందించి విద్యార్థుల ప్రాణాలతోటి చెలగాట మాడుతున్నారని ఇట్టి విషయాన్ని పలుమార్లు స్థానిక విద్యాధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కనీసం స్పందించలేదని తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) నాయకులు ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్, జిల్లా కార్యదర్శి కేదార్నాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయి, నగర అధ్యక్షుడు శివ ,నగర కార్యదర్శి దేవి ప్రసాద్, వెంకట్, శ్రీమన్, విజయ్ ,శివ ,మనీ పాల్గొన్నారు.

## సగర సంగం భవనం ప్రారంభం

- రూ 10 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్లు.. డ్రైనేజీల కు భూమి పూజ..
- వీధిలైట్ల ఏర్పాటుకు డబ్బులు ఇస్తా.. ఒకరోజులో సమస్యను తీర్చాలి.. పంచాయతీ కార్యదర్శనిఆదేశించిన ఎమ్మెల్యే



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి గ్రామ ప్రజలు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సాగర సంగం భవ నాన్ని ప్రారంభించారు.. అంతకుముందు 10 లక్షల రూపాయలతో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో చేపట్టే సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.. గ్రామంలోని విధుల గుండా పర్యటించిన ఎమ్మెల్యే గ్రామస్తులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.. అనంతరం సాగర సంగం భవనంలో కొద్దిసేపు గ్రామస్తులు మరియు సగర సంఘం పెద్దలతో ముచ్చటించి గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు.. గ్రామపంచాయతీ కార్యదర్శి తో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదని తక్షణమే వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం దగ్గరికి వచ్చి అందుకు సరిపడా డబ్బులు తీసుకొని గ్రామంలో వెంటనే వీధిలైట్లను వేసి సమస్యను తీర్చాలని ఎమ్మెల్యే పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీ గట్టు యాదవ్. సీనియర్ జర్నలిస్టు కొండన్న యాదవ్. నాయకులు ఉప్పరి చంద్రయ్య అచ్చన్న పెద్ద ఉప్పర బీచ్ పల్లి. ఉప్పరి నిల్లమీది కృష్ణయ్య. ఉప్పరీ వెంకట్రములు. బి పర్వతాలు యాదవ్ శేషు యాదవ్ మసుపల్లి గోపాల్. బి.గుమ్మడం చంద్రయ్య .ఉప్ప రి రాజు. బి వెంకటాన్న కవలి బాలస్వామి.శ్రీనివాస్ రెడ్డి.శేఖర్ రెడ్డి.తౌకలి కురుమ య.అశోక్ చిన్న మల్లేష్ ప్రింటింగ్ ప్రెస్ రాములు. మేస్త్రి బాల కిష్టి.తటి పాముల రాములు.హరిజన ఆనంద్.నక్క కృష్ణ పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చినపెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### - జిల్లా అధికారులు విధిగా హాస్టల్లో రాత్రి నిద్ర చేయాలి - జిల్లా కలెక్టర్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని, జిల్లా అధికారులు వసతి గృహాలలో పర్యటించి రాత్రి నిద్ర చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి ప్రజల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపుతున్నామని,వాటిని పరిశీలించి సత్వరపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేటి ప్రజావాణిలో మొత్తం 32 ఫిర్యాదులు రాగా, అందులో రెవెన్యూశాఖ కు చెందినవి 7,ఇతర వివిధ శాఖలకు చెందినవిగా ఉన్నాయి.ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ శాఖల వారీగా సమీక్షించారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో 21 దరఖాస్తులు, జిల్లా వ్యవసాయ శాఖలో 8 దరఖాస్తులు, డీఈవోలు 4 దరఖాస్తులు, ఐటిడిఏ పిఓ పరిధిలో 10 దరఖాస్తులు, లీడ్ బ్యాంకు 6 దరఖాస్తులు, అటవీ శాఖలో 8 దరఖాస్తులు, నీటిపారుదలలో 3 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, ప్రజల నుండి వివిధ శాఖలో సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులందరూ తమ కేటాయించిన సంక్షేమ వసతి గృహాలను దత్తత తీసుకొని, ప్రతి నెలలో ఒక రోజు వసతి గృహాల్లో నిద్ర చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు వసతి గృహాల్లో రాత్రి నిద్రతో వసతి గృహాల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాల పరిసరాలను మొత్తం పరిశీలించి, మెరుగైన వనరులను కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో రాత్రి నిద్ర ద్వారా అనేక సమస్యలు విద్యార్థుల నుండి తెలుసుకునే అవకాశం ఉంటుందని, వాటి పరిష్కారానికి కృషి చేసి వసతి గృహాల్లో రూపురేఖలు మార్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిండెంట్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ కార్డు లింక్‌ను ఎత్తివేయాలి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఏవో కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఏ సలీం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని హామీ అమలులో భాగంగా గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తించారు ముఖ్యంగా గ్రామసభల్లో అర్హులైన పేర్లు లేనందున ఆందోళనలు చేశారు. పలు గ్రామాల్లో గ్రామ సభలను అడ్డుకోవడం జరిగింది ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన వారిని ఎంపిక చేసి లిస్టులను ప్రదర్శించారు. కుటుంబ సమగ్ర సర్వే ఆధారంగా తీసుకుంటామని మరొకవైపు చెపుతూ ఉపాధి హామీ కార్డు లింక్ ను చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలు గ్రామాల వారిగా ఇప్పటికే పనులు దొరక చాలామంది వలస వెళ్లారు పొట్ట చేత పట్టుకొని బొంబాయి హైదరాబాదు బెంగుళూరు ఇతర చోట్లకు ఉపాధికై వెళుతున్నారు. అసలు లబ్ధిదారులను గుర్తించకుండా ఉపాధి హామీ లో పనిచేసిన వారిని తీసుకోవడం సరి అయింది కాదన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు, పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మండలంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేయడం ఇవ్వడం మే కాకుండా ఒకే దఫాలో అన్ని గ్రామాల్లో కూలీలకు అందించాలన్నారు మిగతా వారిని ఇవ్వకుండా నిబంధనల పేరుతో ఆపివేయడం సరి అయింది కాదన్నారు. ఉపాధి హామీ పథకంలో కేవలం వంద రోజులు మాత్రమే పనికి దొరకడం వల్ల కూలీలు మిగతా రోజుల్లో పని దొరకక పని గ్యారెంటీ లేక వలస వెళ్లడం తప్పనిసరి అవుతున్నది కాబట్టి ప్రభుత్వము ఉపాధి హామీ నిబంధన ఎత్తివేసి భూమిలేని వ్యవసాయ కూలీల అందరికీ తక్షణమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట రాములు జిల్లా సహాయ కార్యదర్శులు హాజీ మల%శీ%గ్, కనకరాయుడు పి వై ఎల్ జిల్లా నాయకులు బాలు,గోవర్ధన్ రెడ్డి అంజి మరియు ఏఐపీకేఎంఎస్ కార్యవర్గ సభ్యులు కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలి-%ూమీ% షర్ఫుద్దీన్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమాజానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించినటువంటి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ శాస్త్రవేత్తల యొక్క జీవిత చరిత్రలు ఆధారంగా తీసుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ షర్ఫుద్దీన్ విద్యార్థులకు సూచించారు. నేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్కర్నూల్ నందు ఫోరమ్ ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ( %ఖీూ% )ఆధ్వర్యంలో ఆన్లైన్లో జిల్లా స్థాయి భౌతిక రసాయన శాస్త్ర టాలెంట్ టెస్ట్ ను నిర్వహించి అందులో ప్రసంగించారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన టెస్టులో భాగంగా నేడు మన జిల్లాలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయిలో ప్రతి మండలం నుండి ప్రథమ, ద్వితీయ ,తృతీయ స్థానాలు సాధించిన ముగ్గురు విద్యార్థులు చొప్పున మొత్తం జిల్లా వ్యాప్తంగా 66 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు .పరీక్ష అనంతరం నిర్వహించిన సమావేశంలో %ఖీూ% జిల్లా అధ్యక్షులు ఎం నాగరాజు మాట్లాడుతూ చిన్నతనం నుండే పరిశీలనా జ్ఞానాన్ని పెంపొందించుకున్నట్లయితే విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగవచ్చని తెలియజేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సివి రామన్ చరిత్రను శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో తాను చేసిన ప్రయోగాలను రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు వివరించారు %ఖీూ% జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణా రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకంలోని అంశాలను ప్రయోగాలను క్షుణ్ణంగా చదివి అందులో ఉండేటువంటి ప్రయోగాలను చేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పరీక్షలో మొదటి స్థానం ఎం అరుణ్ కుమార్ జడ్పిహెచ్ఎస్ కొండనాగుల విద్యార్థి సాధించగా , రెండవ స్థానాన్ని ఏం మురళీకృష్ణ జెడ్ పి హెచ్ ఎస్ ఐ తోల్, మూడవ స్థానాన్ని సి ప్రవీణ జడ్పిహెచ్ఎస్ మాదారం కైవసం చేసుకున్నారు. ఈ జిల్లా స్థాయిలో ఎంపిక కాబడిన ముగ్గురు విద్యార్థులకు 12వ తేదీ రోజు రాష్ట్రస్థాయిలో ఎస్ సి ఆర్ టి కార్యాలయం నందు రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు నాణ్యం ,గోపాల్ రెడ్డి సుదర్శన్, అంబికా శ్రీతని మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోళ్లు మరియు సర్టిఫికెట్లు వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

## విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక కార్యాచరణ ఎస్ ఈ పివి రమేష్

**పాలమూరు మేజర్ న్యూస్:** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు విద్యుత్తు అంతరాయం లేకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని మహబూబ్ నగర్ విద్యుత్ శాఖ ఎస్ ఈ పివి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు 24 గంటలపాటు అందుబాటులో ఉంటూ సేవలందించేందుకు డివిజన్ మరియు సర్కిల్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామని తెలిపారు. తమ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఐదు 33 / 11 కెవి ఉపకేంద్రాలు, ఏడు 33 కెవి లైన్లు నిర్మాణం, పద కొండు 11 కెవి లైన్లు నిర్మాణం, 9 అధిక సామర్థ్య పవర్ ట్రాన్స్ఫర్లు, 352 అధిక సామర్థ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించామన్నారు. అత్యవసర సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నెంబర్ను సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## 12న జిల్లాస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలిక జట్లకు ఎంపికలు...

**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మహబూబ్ నగర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి. శాంతి కుమార్, ఈ కురుమూర్తి గౌడ్ సోమవారం ప్రకటన తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డ్, ఎస్.ఎస్.సి మెమో లతో ఉదయం 9:30 నిమిషాలకు నివేదించాలని ఆకాంక్షించారు. 01.04.2009 తర్వాత జన్మించిన వారు అర్హతలని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యం గల బాల బాలికలను జిల్లా జట్టుకు ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల ఛాంపియన్ షిప్ పోటీలలో నివేదిస్తామని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి భూమి పూజ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణానికి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ హామీలనునెరవేరుస్తుందన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు తహసిల్దార్ మురళీమోహన్ ఎంపీడీవో బ్రహ్మచారి హౌసింగ్ డిఈ ఆనంద్ రెడ్డి నాయకులు పాండురంగారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి యాదగిరిరావు రమేష్ గౌడ్ శంకర్ యాదవ్ తిరుమలయ్య క్యామమల్లయ్య నారాయణరెడ్డి హరీష్ రెడ్డి చిన్నయ్య సలేశ్వరం జనార్దన్ బధ్యానాయక్ గఫూర్ రమేష్ సత్తయ్య శ్రీశైలం రఫీ చంద్రశేఖర్ సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో రాడికల్ మూమెంట్ కు స్థానం లేదు
### భజరంగా దళ్ దామరగిద్ద మండల కమిటీ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు శ్రీ రంగరాజన్ గారిపై దాడిని భజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు మోనేష్ చారి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో దాడులు, దౌర్జన్యాలకు స్థానం లేదని పేర్కొన్నారు. రాడికల్ మూమెంట్ చెల్లదని హెచ్చరించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యము కల్పించి, అత్యంత క్రమశిక్షణతో దేవాలయాన్ని నిర్వహించడం రంగరాజన్ గారి ప్రత్యేకత అని వివరించారు. సమాజంలో అంటరానితనాన్ని తుడిచివేసేందుకు రంగరాజన్ గారు తీవ్రంగా కృషి చేస్తున్నారని, ఇలాంటి సందర్భంలో వారిపై దాడికి పాల్పడటం అత్యంత హేయమని ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన దుండగులను చట్టపరంగా శిక్షించాలని బాలస్వామి డిమాండ్ చేశారు. ధర్మం కోసం పనిచేసే సంఘాలు, సంస్థలు చట్టానికి లోబడే పనిచేయాలని.. అప్పుడే రామరాజ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. దుండగులను చట్టపరంగా శిక్షించి, రంగరాజన్ గారికి ప్రత్యేక రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సోమవారం ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పోలీస్ ప్రజావాణిలో 11 దరఖాస్తులు...



**మహబూబ్‌నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** జడ్చర్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఎస్.పి డి. జానకి ఆధ్వర్యంలో 11 వినతి పత్రాలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 వినతిపత్రాలను స్వీకరించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రముఖంగా ప్రజలు భూవివాదాలు, కుటుంబ కలహాలు, నేర నియంత్రణ, మహిళా భద్రత, మొదలైన వివిధ అంశాలపై తమ ఫిర్యాదులను ప్రతీ వినతిపత్రాన్ని పరిశీలించి తదనుగుణంగా సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్.పీ. మాట్లాడుతూ, మహిళల భద్రతపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ఎవరైనా వేధింపులకు గురైతే డయల్ 100 లేదా 8712659365 జిల్లా మహిళా హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా షి టీం మహిళా పోలీస్ విభాగం మరింత చురుగ్గా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసు శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎలాంటి సమస్యలైనా పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో శాంతి, భద్రతకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి
### - జేబీఎం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సుదర్శన్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని జవహర్ బాల్ మంచ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సుదర్శన్ అన్నారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై జిల్లా కేంద్రంలోని మైనార్టీ బాలికల-1 గురుకుల పాఠశాలలో సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యార్థినులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ లేఖలు రాశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మంత్రివర్గంలో చర్చించి విద్యార్థుల కోసం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను విద్యార్థులను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరం ప్రిన్సిపల్ లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ నాహీదా బేగం, టీచర్లకు జవహర్ బాల్ మంచ్ క్యాలెండర్లను అందజేశారు. కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా కోఆర్డినేటర్లు ప్రసాద్ ముదిరాజ్, శ్రీకాంత్, సంతోష్, వైస్ ప్రిన్సిపల్ నాహీదా బేగం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడం దామర గిద్ద మండల సమస్యలు పట్టవా?
### ఇచ్చిన హామీల అమలుపై ఎమ్మెల్యే మేడం స్పష్టమైన వివరణ ఇవ్వాలి.



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దామరగిద్దతాండ బాపన్ పల్లి శివారు ప్రాంతాల్లో భూములు కోల్పోయే రైతులను గుర్తించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు లక్ష్మీనారాయణ అడ్వకేట్ డిమాండ్ చేశారు నేడు మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా విచ్చేయబోతున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పద్నాలుగు నెలలు గడిచినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని బీఆర్ఎస్ యువ నాయకులు లక్ష్మీనారాయణ అడ్వకేట్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయల నగదు తో పాటు తులం బంగారం ఇవ్వలేదని,తులం బంగారం ఎప్పుడూ ఇస్తారని ప్రశ్నించారు. జిల్లాలో కొత్తగా 3మండలాలు అనగా కోటకొండ , కానుకుర్తి , గార్లపాడు లను మండలాలుగా ఎపుడు ఏర్పాటు చేస్తారో స్పష్టత ఇవ్వాలని అన్నారు. రైతులకు బోనస్ డబ్బులు ఇంక రాలేదని అన్నారు నారాయణపేట-కోడంగల్ ఎత్తిపోతల పథకానికి మేం అనగా బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదు. దామరగిద్ద తాండా మరియు బాపన్ పల్లి శివారు లోగల భూములు కోల్పోయే రైతులను గుర్తించి వారికి నష్టం కలిగించకుండా ప్రత్యామ్నాయంగా భూమి కి భూమి ఇవ్వడం లేద ఎకరం భూమికి 50 లక్షల నష్టపరిహారం అందించి ప్రభుత్వపథకాలలో వారికి ప్రత్యేక అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇవ్వాలన్నారు మండలం లో గ్రామ రోడ్లు అధ్వానం గా మారినవి అన్నాసాగర్ , ఉల్లిగుండం నర్సాపురం , బాపన్ పల్లి ,లింగారెడ్డి పల్లి, పిడెంపల్లి వైపుగా రాకపోకల కోసం మధ్యలో ఆగిన బీటీ రోడ్డు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చినప్పటికీని మండలంలో ఇంకా చాలా మందికి రుణమాఫీ కాలేదు అలాంటి రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారో పత్రిక ముఖంగా తెలియజేయాలన్నారు. అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో 4000 రూపాయల చొప్పున పెన్షన్ ఇస్తారని అవ్వతాతల కళ్ళలో ఆనందాన్ని ఎప్పుడూ పంచుతారని ప్రశ్నించారు . కొత్తగా వితంతు పెన్షన్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీనీ సైట్లు రావడంలేదంటూ , సైట్లు బందైనవని అధికారులు చెప్పడంతో వితంతు కుటుంబాలకు భరోసా కరువైందని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పారు తీరా అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజలను దరఖాస్తు పేపర్ల వరకే పరిమితం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతూ ఎమ్మెల్యే వీటిపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరారు.

## ఎస్పీ ప్రజవానికి 7 ఫిర్యాదులు...

**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన 07 మంది భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 07 ఫిర్యాదులు అందాయి ఇందులో.. 03,భూ ఫిర్యాదులు, 03, పరస్పర గొడవలు, 01, భార్యాభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## చట్టం ముందు అందరూ సమానమే: వి. రజనీ




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** చట్టం ముందు అందరూ సమానమే కుల మత ధన బీద ఎటువంటి వివక్షత లేకుండా చట్టం అందరికీ సమాన న్యాయం అందిస్తుంది అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు సోమవారం వనపర్తి మండలం చిట్యాల గ్రామంలోని చేయూత ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యి మాట్లాడారు రాజ్యాంగం పిల్లలకు కల్పించిన హక్కుల గురించి చదువుకునే హక్కు నివసించే హక్కు బాల్య వివాహాల చట్టం గురించి వివరిస్తూ అదేవిధంగా పిల్లలు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పిల్లలకు పానెల్ అడ్వకేట్ మరియు పారా లీగల్ వాలంటరీస్ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో వారి పేర్లు మరియు ఫోన్ నెంబర్స్ ఉన్న వివరాల చార్ట్ ను ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఏర్పాటు చేసింది కార్యక్రమంలో చీఫ్ %హూణజూ% జి ఉత్తరయ్య చేయూత ఆశ్రమం నిర్వహకుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## బీరప్ప బండారు దేవర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే
### కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో సోమవారం రోజు వివిధ కార్యక్రమాల లో భాగంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పర్యటించడం జరిగింది. పాతర్చేడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఉన్నందున చిన్నారులకు అల్పాహారం ఏర్పాటు కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొనడం జరిగింది. అదేవిధంగా నర్వ మండల పరిధిలోని ఉందేకోడు గ్రామంలో బీరప్ప బండారు దేవ ర కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తదితర అనంతరం నర్వ మండలంలోని రైతు వేదికలో మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులు మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, ఎన్ ఆర్ ఐ కోర్ సెల్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, కృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, నరేందర్, దేవర మల్లప్ప, సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ సంస్కారానికి ఆర్థిక సహాయం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన పోల్కల హనుమయ్య అకాల మరణానికి చింతిస్తూ,వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియలకు 5000లరూపాయల ఆర్థిక సహాయంగా జెకె ట్రస్ట్ చైర్మన్,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ మండల ఏఎంసి చైర్మన్ నరసింహ చారి అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పుట్టి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 12 న జాబ్ మేళా

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ లో శ్రీకార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ సహకారంతో కళాశాల తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, మరియు ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12న జాబ్మేళా నిర్వ హిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి రాజేంద్రప్రసాద్ డా. హరిబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించే మేళాలో ఫాక్స్కాన్ కంపెనీలో 500 ఉద్యోగాల కోసం ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి చదివి 18 నుంచి 30 ఏళ్ల వయసు లోపువారు అర్హులని, మేళాకు పదోత రగతి సర్టిఫికెట్, ఆధార్, బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్లు, పాస్ ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.

## పోలింగ్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీడీవో రాఘువ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల లోని రాజపేట గ్రామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పిటిసి, ఎంపిటిసి ,సర్పంచ్ ఎన్నికలకుఏర్పాటుచేసిన పోలీస్‌స్టేషను వనపర్తి ఎంపీడీవో రాఘువ సందర్శించారు. జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్ట్ ను మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డ్ నందు ఉంచడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీ లదగ్గర నోటీసు బోర్డులపై ఓటర్ లిస్ట్‌లను అతికిస్తామని తెలిపారు. ఓటర్లు ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గౌడ్ పంచాయతీ కార్యదర్శి రాఘువేందర్ క్షేత్ర సహాయకుడు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలు, గ్రామాల్లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలు, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్గుదొడ్లు శుభ్రం చేసే మాన్యువల్ స్కావేంజర్లు ఎవరైనా ఉన్నారా అని ఈ.డి. ఎస్సి కార్పొరేషన్ అధికారిని వివరాలు కోరగా అలాంటి వారు ఇప్పుడు జిల్లాలో ఎవరూ లేరని నివేదిక ఇచ్చారు. మున్సిపాలిటీల్లో, గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇచ్చే అన్ని సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా వర్తింపచేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష భీమా పాలసీలు తప్పనిసరిగా చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఈ.డి ఎస్సి కార్పొరేషన్ మల్లికార్జున్, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మన్నెంకొండ బ్రహ్మోత్సవాలకు బారులు తీరిన ఎడ్లబండ్లు



**నారాయణపేట జిల్లా ప్రతినిధిమేజర్:** మండలంలో పరిధిలోని అన్నా సాగర్, ఉలిగుండం, వితలపూర్ గ్రామల నుండి వందలాదిగా ఎడ్ల బండ్లలో తెలంగాణ తిరుపతి మన్నెం కొండ బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం జాతర మహోత్సవ లకు ప్రయాణం చేపట్టారు బస్సులు ప్రవేట్ వాహనాలు ఎన్ని ఉన్నపట్టికి ఆనవాయితీ ఆచారాలు సంప్రదాయాలు పాటిస్తూ గ్రామాల్లో అందరూ కలసి కట్టుగా జాతరకు వెళ్ళడం జరుగుతుంది. ఏడాదికొకసారి వారం రోజుల పాటు జరిగే రాకపోకలు ఆనందంగా సాగిస్తారు.

# కొత్తకోటలో 13.14.15 తేదీలలో నిర్వహించే యాదవుల వేడుకకు రండి

### - ఎమ్మెల్సీ కవితను మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ను ఆహ్వానించిన కొత్త కోట శ్రీకృష్ణ యాదవ కమిటీ సభ్యులు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలో గల కానయపల్లి గ్రామ సమీపంలో గల శ్రీకృష్ణ ఆలయ విగ్రహా ప్రతిష్టకు రావాలని మాజీ ఎంపీ ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట కవితను కొత్తకోట శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. హైదరాబాదులోని ఆమె నివాసంలో ఆహ్వాన పత్రికను కవితకు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అని ఆమె తెలిపారు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబ్నగర్ ఎంపీ పదవీ ఉన్నకాలంలో దేవాలయం పనులు ప్రారంభించారని మొదటిసారిగా అక్కడికి వచ్చానని ఆమె గుర్తు చేశారు. రెండోసారి కృష్ణాష్టమి వేడుకలు కూడా పాల్గొన్నాని ఆమె గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి. సీనియర్ అడ్వకేట్ లోడంగి గోవర్ధన్. వనపర్తి జిల్లా గొర్రెల సహకార సంఘం చైర్మన్ కురుమూర్తి యాదవ్. వైస్ చైర్మన్ తాడిపత్రి చంద్రయ్య యాదవ్.చిన్న తిమ్మన్న యాదవ్. సత్యం యాదవ్. హనుమంతు యాదవ్. సీనియర్ జర్నలిస్ట్ నాకొండ యాదవ్. శంకర్ యాదవ్. అద్వానీ శ్రీను. పెంటన్న యాదవ్. రామకృష్ణ యాదవ్. బాలరాజు యాదవ్. కదిరే సాయిల్ యాదవ్. నాగన్న యాదవ్ కదిరే శ్రీనివాసులు. భాస్కర్ యాదవ్. మురళి యాదవ్. ఆటో రామ్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ కలిసిన శ్రీకృష్ణ కమిటీ సభ్యులు.. ఈనెల 13 14 15 జరగబోయే శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ ను కొత్తకోట శ్రీకృష్ణ దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానించారు. శ్రీకృష్ణ దేవాలయం ఉమ్మడి జిల్లాలో నిర్మించడం అభినందనీయమని మాజీ మంత్రి. ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గుడి అభివృద్ధి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**అమరచింత, మేజర్ న్యూస్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుగాను ప్రభుత్వం మహిళలకై ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం అమరచింత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 34 మంది మహిళలకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల మహిళలు పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను స్వీకరించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధిదారులకు అందించిన చెక్కులను స్థానిక బ్యాంకులో వేసుకొని అట్టి డబ్బులు సక్రమంగా వినియోగించుకోవాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ద్వారా డబ్బులను రైతుల ఖాతాలలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు రైతు రుణమాఫీ ప్రభుత్వం చేసింది అని వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు యస్ యం. అరుణ్ కుమార్, తహసిల్దార్ రవికుమార్, కమీషనర్ రవిబాబు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలలో ప్రజలు విస్తృతంగా తీసుకెళ్లండి

### - నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కమిటీ సభ్యుల బిజినెస్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ ఇయాల క్రియాశీలకంగా పని చేయాలని యూత్ కాంగ్రెస్ వారికి 50 శాతం టికెట్లు కేటాయించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని యూత్ కాంగ్రెస్ బిజినెస్ నిర్వహించిన సమావేశంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దిశా నిర్దేశం చేశారు. యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ సోషల్ మీడియా,పార్టీ అనుబంధ సంఘాలు సోషల్ మీడియాని విరివిరిగా ఉపయోగించాలి. సోషల్ మీడియా వేదిక ద్వారా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని, ప్రతిపక్షాల విమర్శలకు దీటుగా సమాధానం ఇవ్వాలని అన్నారు.యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి పని చేస్తూ పార్టీ బలోపేతంకై నిరంతరం పని చేయాలి. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిస్తున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులను నాణ్యతగా నిర్మించి, వేగంగా పూర్తి చేయండి

### - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

### - సోలిపూర్‌లో సిసి రోడ్డు పనులకు భూమి పూజ



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** సిసి రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కార్యకర్తలకు సూచించారు. సోమవారం ఖిల్లా గణపురం మండలం సోలిపురం గ్రామంలో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు కార్యక్రమంలో సోలిపురం రవీందర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వెంకట్రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, శేఖర్ రెడ్డి, క్యామా రాజు, ఆగారం, ప్రకాష్, లక్ష్మారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, రాములు నాయక్ పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
**8008622757**